# యిర్మీయా 19వ అధ్యాయము

**1** యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు– 2  నీవు వెళ్లి కుమ్మరి చేయు మంటి కూజానుకొని, జనుల
పెద్దలలో కొందరిని యాజకుల పెద్దలలో కొందరిని పిలుచుకొనిపోయి, హర్సీతు గుమ్మపు ద్వారమునకు ఎదురుగానున్న
బెన్హిన్నోము లోయలోనికిపోయి నేను నీతో చెప్పబోవు మాటలు అక్కడ ప్రకటింపుము. 3  నీవిట్లనుము –
యూదారాజులారా,యెరూషలేము నివాసులారా, యెహోవా మాట వినుడి; సైన్యములకధిపతియు ఇశ్రాయేలు
దేవుడునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు– ఆలకించుడి, దాని సమాచారము వినువారందరికి చెవులు
గింగురుమనునంత కీడును నేను ఈ స్థలము మీదికి రప్పింపబోవుచున్నాను. 4  ఏలయనగా వారు నన్ను విసర్జించి
యీ స్థలములో అపచారము చేసియున్నారు, వారైనను వారి తండ్రులైనను యూదారాజులైనను ఎరుగని అన్యదేవతలకు
దానిలో ధూపమువేసి నిరపరాధుల రక్తముచేత ఈ స్థలమును నింపిరి 5  నేను విధింపనిదియు సెలవియ్యనిదియు
నా మనస్సునకు తోచనిదియునై ఆచారము నాచరించిరి; తమ కుమారులను దహనబలులుగా కాల్చుటకై బయలునకు
బలిపీఠములను కట్టించిరి. 6 ఇందునుబట్టి యెహోవాసెలవిచ్చు మాట ఏదనగా– రాబోవు దినములలో ఈ
స్థలము హత్యలోయ అనబడును గాని తోఫెతు అనియైనను బెన్హిన్నోము లోయ అనియైనను పేరు వాడబడదు.
7 తమ శత్రువుల యెదుట ఖడ్గముచేతను, తమ ప్రాణములను తీయ వెదకువారి చేతను వారిని కూలజేసి,
ఆకాశపక్షులకును భూజంతువులకును ఆహారముగా వారి కళేబరములను ఇచ్చి, ఈ స్థలములోనే యూదావారి
ఆలోచనను యెరూషలేమువారి ఆలోచనను నేను వ్యర్థము చేసెదను. 8  ఆ మార్గమున పోవు ప్రతివాడును ఆశ్చర్యపడి
దానికి కలిగిన యిడుమలన్నిటిని చూచి అపహాస్యము చేయునంతగా ఈ పట్టణమును పాడుగాను
అపహాస్యాస్పదముగాను నేను చేసెదను. 9  వారు తమ కుమారుల మాంసమును తమ కుమార్తెల మాంసమును
తినునట్లు చేసెదను; తమ ప్రాణము తీయ వెదకు శత్రువులు తమకు ఇబ్బది కలిగించుటకై వేయు ముట్టడిని
బట్టియు దానివలన కలిగిన యిబ్బందిని బట్టియు వారిలో  ప్రతివాడు తన చెలికాని మాంసము తినును. 10 ఈ
మాటలు చెప్పిన తరువాత నీతోకూడ వచ్చిన మనుష్యులు చూచుచుండగా నీవు ఆ కూజాను పగులగొట్టి వారితో
ఈలాగనవలెను. 11 సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు– మరల బాగుచేయ నశక్యమైన
కుమ్మరి పాత్రను ఒకడు పగులగొట్టునట్లు నేను ఈ జనమును ఈ పట్టణమును పగులగొట్ట బోవుచున్నాను;
తోఫెతులో పాతిపెట్టుటకు స్థలములేక పోవునంతగా  వారు అక్కడనే పాతిపెట్టబడుదురు. 12 యెహోవా వాక్కు
ఇదే– ఈ పట్టణమును తోఫెతువంటి స్థలముగా నేను చేయుదును, ఈ స్థలమునకును దాని నివాసులకును
నేనాలాగున చేయుదును. 13  యెరూషలేము ఇండ్లును యూదారాజుల నగరులును ఆ తోఫెతు స్థలమువలెనే
అపవిత్రములగును; ఏ యిండ్లమీద జనులు ఆకాశసమూహమను దేవతలకు ధూపము వేయుదురో, లేక
అన్యదేవతలకు పానార్పణముల నర్పించుదురో ఆ యిండ్లన్నిటికి ఆలాగే జరుగును. 14 ఆ ప్రవచనము చెప్పుటకు
యెహోవా తన్ను పంపిన తోఫెతులోనుండి యిర్మీయా వచ్చి యెహోవా మందిరపు ఆవరణములో నిలిచి జనులందరితో
ఈలాగు చెప్పెను. 15– సైన్యములకధిపతియు ఇశ్రాయేలు దేవుడునగు యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు–
ఈ జనులు నా మాటలు వినకుండ మొండికి తిరిగియున్నారు గనుక ఈ పట్టణమునుగూర్చి నేను చెప్పిన కీడంతయు
దానిమీదికిని దానితో సంబంధించిన పట్టణములన్నిటిమీదికిని రప్పించుచున్నాను.

# Jeremiah 19

1 Thus saith the LORD, Go and get a potter’s earthen bottle, and take of the ancients of the people, and of the ancients of the priests;

2 And go forth unto the valley of the son of Hinnom, which is by the entry of the east gate, and proclaim there the words that I shall tell thee,

3 And say, Hear ye the word of the LORD, O kings of Judah, and inhabitants of Jerusalem; Thus saith the LORD of hosts, the God of Israel; Behold, I will bring evil upon this place, the which whosoever heareth, his ears shall tingle.

4 Because they have forsaken me, and have estranged this place, and have burned incense in it unto other gods, whom neither they nor their fathers have known, nor the kings of Judah, and have filled this place with the blood of innocents;

5 They have built also the high places of Baal, to burn their sons with fire for burnt offerings unto Baal, which I commanded not, nor spake it, neither came it into my mind:

6 Therefore, behold, the days come, saith the LORD, that this place shall no more be called Tophet, nor The valley of the son of Hinnom, but The valley of slaughter.

7 And I will make void the counsel of Judah and Jerusalem in this place; and I will cause them to fall by the sword before their enemies, and by the hands of them that seek their lives: and their carcases will I give to be meat for the fowls of the heaven, and for the beasts of the earth.

8 And I will make this city desolate, and an hissing; every one that passeth thereby shall be astonished and hiss because of all the plagues thereof.

9 And I will cause them to eat the flesh of their sons and the flesh of their daughters, and they shall eat every one the flesh of his friend in the siege and straitness, wherewith their enemies, and they that seek their lives, shall straiten them.

10 Then shalt thou break the bottle in the sight of the men that go with thee,

11 And shalt say unto them, Thus saith the LORD of hosts; Even so will I break this people and this city, as one breaketh a potter’s vessel, that cannot be made whole again: and they shall bury them in Tophet, till there be no place to bury.

12 Thus will I do unto this place, saith the LORD, and to the inhabitants thereof, and even make this city as Tophet:

13And the houses of Jerusalem, and the houses of the kings of Judah, shall be defiled as the place of Tophet, because of all the houses upon whose roofs they have burned incense unto all the host of heaven, and have poured out drink offerings unto other gods.

14Then came Jeremiah from Tophet, whither the LORD had sent him to prophesy; and he stood in the court of the LORD’s house; and said to all the people,

15Thus saith the LORD of hosts, the God of Israel; Behold, I will bring upon this city and upon all her towns all the evil that I have pronounced against it, because they have hardened their necks, that they might not hear my words.